నమస్తే తెలంగాణ | DISTRICT SUPPLEMENT

# సంగారెడ్డి

బుధవారం 4 అక్టోబర్ 2023 | WEDNESDAY, OCTOBER 4, 2023 | SANGAREDDY | పేజీలు PAGES : 12




సిద్దిపేట రైల్వేస్టేషన్ వద్ద ప్రజలకు అభివాదం చేస్తున్న మంత్రి హరీశ్‌రావు, పక్కన మెదక్ ఎంపీ కొత్త ప్రభాకర్‌రెడ్డి

# కలల.. రైలొచ్చింది

- దశాబ్దాల కలను సాకారం చేసిన సీఎం కేసీఆర్
- సిద్దిపేటలో జెండాఊపి రైలును ప్రారంభించిన మంత్రి తన్నీరు హరీశ్‌రావు
- 4.20 గంటలకు సిద్దిపేట నుంచి బయలుదేరిన రైలు
- సిద్దిపేట నుంచి దుద్దెడ వరకు రైలులో ప్రయాణించిన మంత్రి, ప్రజాప్రతినిధులు
- వేలాదిగా తరలివచ్చిన ప్రజలు
- సీఎం కేసీఆర్, మంత్రి హరీశ్‌రావు కృషితో అందుబాటులోకి వచ్చిన రైలు సౌకర్యం

## సిద్దిపేటలో అంబరాన్నంటిన సంబురం

**సిద్దిపేట జిల్లా ప్రజల దశాబ్దాల కల సాకారమైంది.** చుక్‌చుక్ రైలు బండి రానే వచ్చింది. ముఖ్యమంత్రి కేసీఆర్ కృషి, మంత్రి హరీశ్‌రావు కష్టంతో రైలు సౌకర్యం అందుబాటులోకి రావడంతో జిల్లా ప్రజల ఆనందానికి అవధులు లేకుండా పోయాయి. వేలాదిగా తరలివచ్చిన ప్రజలు, బీఆర్ఎస్ కార్యకర్తల సంబురాలు అంబరాన్నంటాయి. చిన్నాపెద్దా అనే తేడాలేకుండా రైలు వద్ద సెల్ఫీలు దిగి సంతోషం వ్యక్తం చేశారు. మంగళ వారం సిద్దిపేట రైల్వేస్టేషన్‌లో ఆర్థిక, వైద్యారోగ్యశాఖల మంత్రి తన్నీరు హరీశ్‌రావు సిద్దిపేట- సికింద్రాబాద్ (కాచిగూడ)కు రైలును మెదక్ ఎంపీ కొత్త ప్రభాకర్‌రెడ్డి, ఎమ్మెల్సీ దేశపతి శ్రీనివాస్, జడ్పీ చైర్‌పర్సన్ వేలేటి రోజాశర్మ, ఎఫ్‌డీసీ చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డితో కలిసి ప్రారంభించారు. పూలు చల్లుతూ, స్వీట్లు పంచుతూ సీఎం కేసీఆర్, మంత్రి హరీశ్‌రావుకు అనుకూలంగా జనం పెద్దఎత్తున నినాదాలు చేశారు. ప్రజలు, కార్యకర్తల మధ్యనే మంత్రి తన సంతోషాన్ని పంచుకున్నారు. సరిగ్గా 4.20 గంటలకు సిద్దిపేట రైల్వేస్టేషన్ నుంచి దుద్దెడ వరకు రైలులో ప్రజాప్రతినిధులు ప్రయాణించారు. కాగా, ప్రారంభ కార్యక్రమంలో దక్షిణ మధ్య రైల్వే అధికారులు ప్రొటోకాల్ పాటించక పోవడం, బీజేపీ నాయకులు అత్యుత్సాహం చూపడంతో బీఆర్ఎస్ శ్రేణులు నిరసన తెలిపారు.

-సిద్దిపేట ప్రతినిధి/ సిద్దిపేట అర్బన్, అక్టోబర్ 3 (నమస్తే తెలంగాణ)

మధ్యపేజీల్లో..



సిద్దిపేటలో రైలు ప్రారంభోత్సవ కార్యక్రమానికి తరలివచ్చిన ప్రజలు, బీఆర్ఎస్ కార్యకర్తలు



రైలులో ప్రయాణిస్తు ప్రజలకు అభివాదం చేస్తున్న మంత్రి తన్నీరు హరీశ్‌రావు



డబుల్ బెడ్‌రూం ఇండ్ల పట్టాలు అందజేస్తున్న మెదక్ ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి

## సీఎం కేసీఆర్‌ది ప్రజారంజక పాలన

- ఉమ్మడి రాష్ట్రంలో ప్రజలు ఎన్నో ఇబ్బందులు పడ్డారు
- బీఆర్ఎస్ హయాంలో అన్ని వర్గాలకు ప్రాధాన్యం
- 24గంటల కరెంట్‌తో పండుగలా వ్యవసాయం
- మిషన్ భగీరథతో తీరిన తాగునీటి కష్టాలు
- ఈ నెల 5న మెడికల్ కాలేజీకి భూమి పూజ
- మెదక్ ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి
- పాపన్నపేట మండలం బాచారంలో డబుల్ బెడ్‌రూమ్ ఇండ్ల ప్రారంభోత్సవం

8

## గ్రామాల అభివృద్ధే లక్ష్యం

- ప్రభుత్వ ప్రోత్సాహంతో కోట్లాది రూపాయలతో అభివృద్ధి పనులు
- సీఎం కేసీఆర్ వెంటే ప్రజలు
- వచ్చే ఎన్నికల్లో మళ్లీ గులాబీ జెండా ఎగరేద్దాం
- అభివృద్ధి, సంక్షేమాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలి
- సంగారెడ్డి జడ్పీ చైర్‌పర్సన్ మంజుశ్రీ జైపాల్‌రెడ్డి
- ఎమ్మెల్యే క్రాంతికిరణ్‌తో కలిసి మునిపల్లి మండలంలో పర్యటన
- రూ.రెండు కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపన
- గృహలక్ష్మి లబ్ధిదారులకు పత్రాలు అందజేత

3

**ఉమ్మడి పాలనలో** తెలంగాణ ప్రాంతాన్ని వివక్షకు గురిచేశారని, నేడు సీఎం కేసీఆర్ హయాంలో పల్లెలు అభివృద్ధిలో పట్టణాలతో పోటీపడుతున్నాయని సంగారెడ్డి జడ్పీచైర్‌పర్సన్ మంజుశ్రీ జైపాల్‌రెడ్డి అన్నారు. మంగళ వారం అందోల్ ఎమ్మెల్యే క్రాంతికిరణ్‌తో కలసి ఆమె మునిపల్లి మండలంలో పర్యటించి పలు గ్రామాల్లో రూ.రెండు కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఖమ్మంపల్లిలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ బీఆర్ఎస్ సర్కారు ప్రభుత్వ పథకాల్లో అన్ని వర్గాలకు ప్రాధాన్యమిస్తున్నదని, తెలంగాణలో అమలుచేస్తున్న పథకాలను మిగతా రాష్ట్రాలు కాపీకొడుతున్నాయన్నారు. ఎమ్మెల్యే క్రాంతికిరణ్ మాట్లాడుతూ వచ్చే ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో పలువురు లబ్ధిదారులకు గృహలక్ష్మి మంజూరు పత్రాలతో పాటు ఖమ్మంపల్లిలో నూతనంగా ప్రారంభించిన కేసీఆర్ కాలనీవాసులకు ఇండ్ల పట్టాలు అందజేశారు.

- మునిపల్లి, అక్టోబర్ 3



గృహలక్ష్మి పత్రాలను అందజేస్తున్న సంగారెడ్డి జడ్పీ చైర్‌పర్సన్ మంజుశ్రీజైపాల్‌రెడ్డి, అందోల్ ఎమ్మెల్యే క్రాంతి కిరణ్

## ప్రజలే బలం..బలగం

- బీఆర్ఎస్‌కు హ్యాట్రిక్ విజయాన్ని అందించాలి
- పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి
- గుమ్మడిదల మండలంలో అభివృద్ధి పనులు ప్రారంభం

8



గుమ్మడిదల: బొంతపల్లిలో నూతన పంచాయతీ భవనాన్ని ప్రారంభిస్తున్న పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి